

రాంపల్లిలో..

దంచికొట్టిన వాన..

కీసర: నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీలతో పాటు కీసర మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. మరోపక్క నాగారం, దమ్మాయిగూడలో భారీ వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడ్డారు. రాంపల్లిలో పెద్దఎత్తున వరద నీరు రోడ్లపై చేరింది. పెద్దఎత్తున ట్రాఫిక్ జామ్ అయ్యింది. కిలో మీటర్ల వరకు వాహనాలు నిలిచిపోయి వాహనదారులు అవస్థలు పడ్డారు.



కీసరలో..



రాంపల్లిలో..

క్లుప్తంగా...

పెద్దమ్మ తల్లి ఆలయాభివృద్ధికి సహకరించాలి



మంత్రితో ఎదులాబాద్ పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు

ఘట్‌కేసర్: ఎదులాబాద్‌లో పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి సహకరించాలని ఆలయ నూతన కమిటీ సభ్యులు మంత్రి మల్లారెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో బుధవారం కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి వినతి అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కుమార్‌ముదిరాజ్, ఉపాధ్యక్షుడు లింగంముదిరాజ్, ప్రధాన కార్యదర్శి పూల శ్రీనాథ్‌ముదిరాజ్, సభ్యులు బాల్‌రాజ్ ముదిరాజ్, లింగంముదిరాజ్ పాల్గొన్నారు.

పోచారంలో రూ.2 లక్షలు పలికిన గణేష్ లడ్డూ



పోచారం: పోచారంలో సుభాష్ చంద్రబోస్ యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన వినాయక మండపంలో బుధవారం లడ్డూ వేలం పాట నిర్వహించారు. పోచారం ప్రాంతానికి చెందిన ఆకిటి పోచిరెడ్డి కుమారులు రూ.2 లక్షలకు లడ్డూ దక్కించుకున్నారు. ఎస్వైఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వినాయక శోభాయాత్ర వైభవంగా జరిగింది. ఫౌండేషన్ చైర్మన్ సామల యాదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సామల సందీప్‌రెడ్డి, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, టీం ఎస్ఎస్ఆర్ సభ్యులు పాల్గొన్నారు.

నాగారం- తిరుపతి సైకిల్‌యాత్ర ప్రారంభం



ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి

కీసర: బీఆర్ఎస్ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రావాలని కోరుతూ బీఆర్ఎస్ గెలుపొందాలని నాగారం మున్సిపాలిటీకి చెందిన ఆనంద్‌గౌడ్ నాగారం నుంచి తిరుపతి వరకు చేపట్టనున్న సైకిల్‌యాత్రను బుధవారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఎన్నో పథకాలను అమలు చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ ప్రజల ఆశీస్సులతో మూడోసారి ముచ్చటగా సీఎం కావడం ఖాయమన్నారు. వైస్‌చైర్మన్ బండారి మల్లేష్‌యాదవ్, కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో యువకుల చేరిక



మేడ్చల్: పట్టణానికి చెందిన పలువురు యువకులు బీజేపీలో చేరారు. పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో యువకులు బీజేపీలో చేరగా వారికి పార్టీ నాయకులు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు అంజనేయులు, ప్రేందాస్, ప్రభాకర్‌రెడ్డి, కిషన్‌రావు, సర్వేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వేస్ట్ టూ వండర్‌పై పోటీలు



మేడ్చల్: స్వచ్ఛత హీ సేవాలో భాగంగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బాలికలకు పోటీలు నిర్వహించారు. పర్యావరణంపై అవగాహన కల్పించారు. మున్సిపల్ కమిషనర్ టీఎస్‌పీఎస్ త్రిలేశ్వర్‌రావు, ఎన్విరాన్‌మెంట్ ఏఈ జ్ఞానేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట

కీసర: బీఆర్ఎస్ ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తిమ్మాయిపల్లి గ్రామ సర్పంచ్ పిడిచెట్టి పెంటయ్య అన్నారు. బుధవారం తిమ్మాయిపల్లి చెరువులో మత్స్యశాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేసిన చేపపిల్లలను చెరువులో వదిలిపెట్టే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అహ్మద్‌గూడ చెరువులో మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేపపిల్లలను వేసే కార్యక్రమంలో కౌన్సిలర్లు కొత్త హేమలత, కొత్త సురేఖ, నానునాయక్, వెంకటేష్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

చేపలు పెంచి జీవనోపాధి పొందాలి

ఘట్‌కేసర్: చేపలు పెంచి జీవనోపాధి పొందాలని సర్పంచ్ గీతశ్రీనివాస్‌ముదిరాజ్, ఎంపీటీసీ రామారావుముదిరాజ్ అన్నారు. వెంకటాపూర్ నాడెం చెరువు, తాళ్లకుంటలో బుధవారం ఉప సర్పంచ్ సత్యనారాయణగౌడ్‌తో కలిసి ప్రభుత్వం ఉచితంగా అందజేసిన 47,400 చేప పిల్లలను వదిలిపెట్టారు. మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు లింగంముదిరాజ్, ఉపాధ్యక్షుడు కృష్ణముదిరాజ్, కోశాధికారి నర్సింహ, సలహాదారులు సహదేవ్‌ముదిరాజ్, భాస్కర్‌ముదిరాజ్, సభ్యులు ప్రభాకర్‌ముదిరాజ్, నందు, రాము, శ్రీరాములు, బాలయ్య, బాల్‌రాజ్ పాల్గొన్నారు.



తిమ్మాయిపల్లి చెరువులో చేపపిల్లలను వదులుతున్న సర్పంచ్ తదితరులు



నాడెం చెరువులో చేపలు వదులుతున్న సర్పంచ్ గీతశ్రీనివాస్ తదితరులు

శివాజీనగర్ పోచమ్మ దేవాలయం వద్ద హోమం



కీసర: మండల కేంద్రమైన కీసరలో శివాజీనగర్ పోచమ్మ దేవాలయం వద్ద అమ్మవారి విగ్రహ పున:ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా బుధవారం నిర్వహించిన హోమంలో కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరి సహకారంతో అమ్మవారి విగ్రహ పున:ప్రతిష్ట మహోత్సవాలను వైభవంగా నిర్వహించామన్నారు. నాయకపు వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ శ్రావణ్‌కుమార్‌గుప్తా, మిట్టపల్లి రాఘవేందర్‌గౌడ్, తుడం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఆర్ఈసీలో రక్తదాన శిబిరం



మేడ్చల్‌రూరల్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి మైసమ్మగూడలోని ఎన్ఆర్ఈసీలో బుధవారం కళాశాల చైర్మన్ నర్సింహరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని విద్యార్థులు రక్తదానం చేశారు. స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ ఆధ్వర్యంలో కేన్సర్ ఆస్పత్రితో కలిసి నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని కళాశాల చైర్మన్ నర్సింహరెడ్డి ప్రారంభించగా పెద్ద ఎత్తున విద్యార్థులు రక్తదానం చేశారు. తన జన్మదినం సందర్భంగా రక్తదానం చేయడం సంతోషకరం అన్నారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ త్రిశూల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ లోకనాథం, కోశాధికారి త్రిలోక్‌రెడ్డి, డైరెక్టర్ మోహన్ బాబు, సాక్ డీన్ రామదాసు, కన్వీనర్ సౌమ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దేశానికే అన్నం పెడుతున్న తెలంగాణ



మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి

ఘట్‌కేసర్: తెలంగాణ రాష్ట్రం భారతదేశానికే అన్నం పెడుతోందని, బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటోందని మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని నారాయణ గార్డెన్‌లో రైతు సేవా సహకార సంఘం అధ్యక్షుడు రాంరెడ్డి అధ్యక్షతన జరిగిన సదస్సుకు జెడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, ఎంపీపీ సుదర్శన్‌రెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ రైతుల అభివృద్ధికి సబ్సిడీతో ఎరువులు, రైతుబంధు, రైతు బీమా, పెట్టుబడి సాయం అందజేస్తున్నామన్నారు. ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘం ఆదాయంలో జిల్లాలో మొదటి స్థానంలో నిలుస్తుందన్నారు. సంఘం ఆధ్వర్యంలో గోదాం నిర్మించుకోవడానికి స్థలం కావాలని పాలకవర్గం అడిగిన నేపథ్యంలో కలెక్టర్‌తో మాట్లాడి మూడెకరాల భూమి కేటాయించేందుకు కృషి చేస్తానన్నారు. చైర్మన్ రాంరెడ్డి మాట్లాడుతూ రైతుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని, సభ్యులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో యూబీఐ చీఫ్ మేనేజర్ వివేక్, మేనేజింగ్ డైరెక్టర్ కరుణాకర్, సంఘం వైస్ చైర్మన్ అనంతరెడ్డి, డైరెక్టర్లు లక్ష్మారెడ్డి, పోచిరెడ్డి, స్రవంతి కృష్ణారెడ్డి, మహేందర్, ధర్మారెడ్డి, ఉదయ్‌కుమార్‌రెడ్డి, వెంకటేశ్, బాల్‌రాజ్, లక్ష్మమ్మ, రామకృష్ణారెడ్డి, సర్పంచ్ యాదగిరి, ఎంపీటీసీ రవి, రైతుబంధు మండల కో ఆర్డినేటర్ అంజిరెడ్డి, మేనేజర్ జయప్రకాశ్, రైతులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీతో యువతకు బంగారు భవిష్యత్



ఎన్‌సీసీ సబ్ యూనిట్ ప్రారంభిస్తూ..

మేడ్చల్‌రూరల్: విద్యార్థులు, యువతకు ఎన్‌సీసీతో బంగారు భవిష్యత్ ఉంటుందని ఎన్‌సీసీ 1టి ఆర్టీ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ రవీంద్రరావు అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి మైసమ్మగూడలోని మల్లారెడ్డి యూనివర్సిటీలో బుధవారం ఎన్‌సీసీ సబ్ యూనిట్ రైసింగ్ సెర్మోనీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ఎన్‌సీసీ జెండా ఆవిష్కరించి అనంతరం ప్రసంగించారు. ఎన్‌సీసీలో చేరి శిక్షణ పొంది తమ జీవితాలను ఉన్నతంగా, అందంగా తీర్చిదిద్దుకో వచ్చన్నారు. క్రమశిక్షణ, దేశభక్తి, అంకితభావం, నాయకత్వ లక్షణాలు ఎన్‌సీసీతో అలవడతాయని తెలిపారు. ట్రెక్కింగ్, పారా సెయిలింగ్ తదితర అడ్వెంచర్స్ క్రీడల్లో శిక్షణ పొందే అవకాశం ఉంటుందని, ఈ శిక్షణ వివిధ రంగాల్లో రాణించడానికి ఉపయోగపడుతుందని వివరించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో యూనివర్సిటీ వీసీ వీఎస్‌కే రెడ్డి, యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆంజనేయులు, డీన్, హెచ్‌ఓడీలు, ఎన్‌సీసీ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఫార్మసిస్ట్‌ల దినోత్సవం

ఘట్‌కేసర్: వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీ(ఏయూ)లో స్కూల్ ఆఫ్ ఫార్మసీ, ఎన్ఎస్ఎస్-1 సంయుక్తంగా ప్రపంచ ఫార్మసిస్ట్‌ల దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హైదరాబాద్ న్యూహైట్ ఫార్మా టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ వి.వెంకటేశ్వర్లు హాజరై ఫార్మసిస్ట్‌ల ప్రాముఖ్యత, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో ఫార్మసిస్టులు అదించిన సేవలు వెలకట్టలేనివని అన్నారు. కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ బాలాజీ, ఫార్మసీ డీన్ వసుధ భక్షి, అధ్యాపకులు రమాదేవి, కన్వీనర్ స్వప్న, కోకన్వీనర్ నవీన్, రాముడు, సంతోష ప్రియ, అధ్యాపకులు, ఫార్మసీ విద్యార్థులు పాల్గొన్నారు.



ఘనంగా భగత్‌సింగ్ జయంతి

మేడ్చల్: స్వాతంత్ర్య సమరయోధుడు భగత్‌సింగ్ జయంతిని మేడ్చల్‌లో ఎస్ఎఫ్ఐ నాయకులు నిర్వహించారు. పట్టణంలోని వివిధ జూనియర్ కళాశాలలో నిర్వహించి ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలు కళాశాలలో సెమినార్లు నిర్వహించి భగత్‌సింగ్ ఆశయాలను వివరించారు. సమావేశాల్లో మండల ఎస్ఎఫ్ఐ నాయకులు ఆదిల్, పవన్, ప్రసాద్, నిఖిల్ పాల్గొన్నారు.



కార్డులు అందజేస్తున్న చైర్ పర్సన్ దీపికనర్సింహరెడ్డి

కార్మికులకు వైద్య పరీక్షలు

మేడ్చల్: పట్టణంలోని బస్తీ దవాఖానాలో మున్సిపల్ కార్మికులకు వైద్యులు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. 18వ వార్డులోని దవాఖానాలో మున్సిపల్ కార్మికుల కోసం ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు చేశారు. ప్రతినెలా పరీక్షలు చేసి మున్సిపల్ కార్మికుల ఆరోగ్యం కాపాడతామని చైర్ పర్సన్ దీపికనర్సింహరెడ్డి తెలిపారు. కార్మికులకు హైల్త్ కార్డులు అందజేశారు. కౌన్సిలర్ భవాని రాఘవేందర్‌గౌడ్, కమిషనర్ త్రిలేశ్వర్‌రావు, వైద్యులు పాల్గొన్నారు.

రైతుబీమా చెక్కు అందజేత



కీసర: సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తున్నారని భోగారం గ్రామరైతు కన్వీనర్ పడమటి నర్సింహరెడ్డి అన్నారు. ఇటీవల మృతిచెందిన రైతు ఆందాల నారాయణ కుటుంబసభ్యులకు బుధవారం భోగారం గ్రామంలో రైతుబీమా పథకం కింద మంజూరైన రూ.5 లక్షల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కో ఆప్షన్ సభ్యుడు డబ్బి నర్సింహరెడ్డి, వార్డుసభ్యుడు నాగరాజు, నేతలు రాజు, నత్తి భూపాల్, పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.



దమ్మాయిగూడలో ఉచిత వైద్య శిబిరం

కీసర: స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా దమ్మాయిగూడ మున్సిపాలిటీ కార్యాలయం వద్ద కీసర పీహెచ్‌సీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ వసుపతి ప్రణీతాగౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వివిధ కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. ఉచిత వైద్య శిబిరంలో కార్మికులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కమిషనర్ రాజమల్లయ్య, వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి, కీసర మండల వైద్యాధికారి డాక్టర్ సరితారెడ్డి, కౌన్సిలర్ రామారం శ్రీహరిగౌడ్, మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రభు తదితరులు పాల్గొన్నారు.



స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తూ రంగోలి



మేడ్చల్‌రూరల్: స్వచ్ఛ్ సర్వేక్షణ్, స్వచ్ఛత లీగ్‌లో భాగంగా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో స్వచ్ఛతపై అవగాహన కల్పించేలా మహిళలకు రంగోలి కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మద్దుల లక్ష్మీశ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున ముగ్గులు వేశారు. మున్సిపల్ కమిషనర్ రాములు, కౌన్సిలర్లు, మహిళలు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై కన్నెర్ర

సాక్షి, మేడ్చల్ జిల్లా: ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న అక్రమ నిర్మాణాలు, లేఅవుట్లపై అధికార యంత్రాంగం కన్నెర్ర చేసింది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో అక్రమ నిర్మాణాలు, లేఅవుట్లపై గ్రామ కార్యదర్శులు, పురపాలక కమిషనర్ల నుంచి నివేదిక తెప్పించుకున్న అధికార వర్గాలు సంబంధిత సిబ్బందితో కూల్చివేతలకు శ్రీకారం చుట్టారు. జిల్లా అదనపు కలెక్టర్(లోకల్ బాడీ) అభిషేక్ ఆదేశాల మేరకు కీసర మండల కేంద్రంతో సహా పోచారం పురపాలక సంఘంలో బుధవారం అక్రమ నిర్మాణాలకు సంబంధిత సిబ్బంది కూల్చివేశారు. మంగళవారం చీర్యాలలో అక్రమ నిర్మాణాలకు సంబంధించిన 5 భవనాలను కూల్చివేశారు. అక్రమ నిర్మాణాలు, లే అవుట్లపై జిల్లా కలెక్టర్ అమయ్‌కుమార్ సీరియస్‌గా ఉండటంతో గుర్తించిన వాటికి సంబంధించిన భవన యాజమానులకు జీపీ కార్యదర్శులు నోటీసులు జారీ చేశారు. చీర్యాల గ్రామంలో 97కు పైగా అక్రమ నిర్మాణాలు ఉన్నట్లు గుర్తించిన జీపీ కార్యదర్శి 60 భవనాలకు నోటీసులు జారీ చేశారు. కీసర, గోధుమకుంట, రాంపల్లి దాయర, కాచవాని సింగారం, ప్రతాప సింగారం, చౌదరిగూడ, కొర్రెముల, ఏదులాబాద్, అవుషాపూర్, అంకుషాపూర్‌లో ఉన్న అక్రమ నిర్మాణాలకు నోటీసులు జారీ చేసినట్లు అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. శామీర్‌పేట, మేడ్చల్ మండలాలతో పాటు పలు పురపాలక సంఘాల్లోని అక్రమ కట్టడాలు, లేఅవుట్లకు సంబంధించి నోటీసులు జారీ చేశారు. గతంలో చీర్యాలలో ఎలాంటి అనుమతులు లేకుండా.. ఏడాది కాలంగా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను గుర్తించిన గ్రామ పంచాయతీ యంత్రాంగం ఇప్పటికే 25 అక్రమ నిర్మాణాలను కూల్చివేసింది. మరో 30 అక్రమ కట్టడాలను ఉన్నట్లు గుర్తించిన గ్రామ సిబ్బంది కూల్చివేతపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

జీపీ ఉద్యోగ, కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సాక్షి, మేడ్చల్ జిల్లా: మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని 61 గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ జీపీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జేఏసీ (సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ) డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం మేడ్చల్ కలెక్టరేట్ వద్ద జేఏసీ ఆధ్వర్యంలో జీపీ ఉద్యోగులు, కార్మికులు ధర్నా నిర్వహించారు. సీఐటీయూ నాయకుడు ఉన్నికృష్ణన్, ఐఎఫ్‌టీయూ నాయకుడు శివబాబు మాట్లాడుతూ జీపీలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ నెలాఖరు వరకు పరిష్కరించకుంటే.. చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. సీఐటీయూ నాయకులు సబిత, జేఏసీ రాష్ట్ర కోశాధికారి యాదయ్య, సునీత, భారదమ్మ, పద్మ, శీను, నరసింహ, రవి, రాములమ్మ, చుక్కమ్మ, కీసర, ఘట్‌కేసర్ మండలాల పరిధిలోని గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

మున్సిపల్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల నిరసన



మేడ్చల్: మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట శిబిరం ఏర్పాటు చేసుకుని ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ కార్మికులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాల్లో సరిపడా మందులు ఉంచాలి

డీఎంహెచ్ఎంఓ డా.పుట్ల శ్రీనివాస్



సాక్షి, మేడ్చల్ జిల్లా: సీజనల్ వ్యాధులు పంజా విసురుతున్న సమయంలో ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్లు, సిబ్బంది అందుబాటులో ఉండటంతో పాటు సరిపడా మందులు ఉంచాలని జిలా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ఆదేశించారు. బుధవారం డీఎంహెచ్ఓ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డిప్యూటీ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు, ప్రోగ్రామ్ అధికారులు, ప్రాథమిక, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఆదేశాల మేరకు జిల్లాలో డెంగీ, సీజనల్ వ్యాధులు, వైరల్ జ్వరాల స్థితిపై ఆరోగ్య శాఖ అధికారులను పుట్ల శ్రీనివాస్ అప్రమత్తం చేశారు. జిల్లాలో ప్రైవేట్ నర్సింగ్ హోమ్స్, ఆస్పత్రుల్లో నమోదవుతున్న కేసులపై నివేదిక సమర్పించాలన్నారు.

సెయింట్ పీటర్స్‌లో జాతీయ స్థాయి హ్యాకథాన్



మేడ్చల్‌రూరల్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి మైసమ్మగూడలోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ స్థాయి హ్యాకథాన్ నిర్వహించారు. స్పెక్ హ్యాకథాన్ పేరిట 36 గంటల నిర్వహించిన కార్యక్రమంలో దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్న రుద్ర కురువెల్ల, మృదుల నిహారిక మాట్లాడుతూ హ్యాకథాన్‌లు విద్యార్థులు తమలోని నైపుణ్యాలను వెలికితీసి ప్రదర్శించడంతో పాటు విజ్ఞానం, నైపుణ్యం పెంచుకునేందుకు ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమానికి 150కి పైగా పరిశోధనలు వచ్చాయని వాటిలో ఉత్తమంగా ఉన్న 36 ఎంపిక చేశామని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత, డైరెక్టర్ సరోజా రెడ్డి తెలిపారు. కో ఆర్డినేటర్ అర్షరెడ్డి, డైరెక్టర్ అనురాగ్‌రెడ్డి, పీఆర్వో రవిసుధాకర్, ఏఓ హరిప్రసాద్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.